క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన ఎంహెచ్‌ఓ



నెల్లూరు(అర్బన్): కలెక్టర్ ఆనంద్‌ను ఆయన చాంబర్‌లో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ (ఎంహెచ్‌ఓ) కనకాద్రి మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా బొకేను అందజేశారు.

కియా కారెన్స్ క్లావిస్ ఈవీ కారు విడుదల



నెల్లూరు (టౌన్): కియా కారెన్స్ క్లావిస్ కారును కాకుటూరులోని హోషి ఆటో కియా షోరూమ్‌లో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా షోరూమ్ మేనేజింగ్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి మాట్లాడారు. ఎక్స్ షోరూమ్ ధర రూ.17.99 లక్షల నుంచి ప్రారంభమవుతుందని, నాలుగు వేరియెంట్లలో కారు లభ్యమవుతుందని వివరించారు. షోరూమ్ డైరెక్టర్లు నిరంజన్, భారతి, హోషిమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలి



మాట్లాడుతున్న అధికారులు

నెల్లూరు సిటీ: వెంగళరావునగర్‌లోని పాత పోలీస్ కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీఈ డేను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ అరుణ మాట్లాడారు. మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని సూచించారు. సూపర్‌వైజర్ రాజేశ్వరి, కార్యకర్త నజీమా, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోటయ్య జయంతి



నివాళులర్పిస్తున్న నేతలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): చేనేత బంధు ప్రగడ కోటయ్య జయంతిని శోధన్‌నగర్‌లోని మనం హాస్పిటల్ ప్రాంగణంలో చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా కన్వీనర్ బుధవరపు బాలాజీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చేనేత సంఘీయుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులను కేటాయించాలని బాలాజీ కోరారు. లలితారామ్‌యాదవ్, సమాధి శ్రీనివాసులుయాదవ్, గోపాల్, పెంచలయ్య, శ్రీనివాసులు, రామసుబ్బయ్య వెంకటేశ్వర్లు, అనూరాధ, డాక్టర్ సుధాకర్, దోనిపూడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గౌడ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

వెంకటాచలం: జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం, గౌడ సేవా సమితి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో గౌడ విద్యార్థులకు ఆదివారం ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం జిల్లా కార్యదర్శి కోసూరు సుబ్బయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ కోసూరు పద్మ గౌడ్ శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. నెల్లూరులోని పుర మందిరంలో ఉదయం 9 గంటలకు జరిగే కార్యక్రమంలో 2024–25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివి 450 మార్కులకుపైగా సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేస్తారని చెప్పారు. అర్హులైన గౌడ విద్యార్థులు కార్యక్రమానికి హాజరై నగదు పురస్కారాలను అందుకోవాలని కోరారు.

శ్రీవారికి పల్లకిసేవ

పొదలకూరు : పట్టణంలోని శ్రీనివాస లేఅవుట్‌లోని శ్రీలక్ష్మీగోదా సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం దేవదేవేరులకు విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీవారికి పల్లకిసేవ జరిపారు.

2న మండల సర్వసభ్య సమావేశం

వెంకటాచలం: మండల సర్వసభ్య సమావేశాన్ని ఆగస్టు 2వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కల్పన శనివారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరిగే సర్వసభ్య సమావేశంలో మండలాభివృద్ధిపై సమీక్షించనున్నట్లు చెప్పారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న వెంకటరెడ్డి

నెల్లూరు(క్రైమ్): ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని, ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని సౌత్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. మాగుంట లేఅవుట్, ఇరుకళల పరమేశ్వరి ఆలయ సెంటర్, మినీబైపాస్, గాంధీబొమ్మ తదితర ప్రాంతాల్లో వాహన తనిఖీలను సౌత్ ట్రాఫిక్ పోలీసులు శనివారం నిర్వహించారు. సెల్‌ఫోన్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానాలను విధించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా నగరంలో తనిఖీలను ముమ్మరం చేశామని వివరించారు. ట్రాఫిక్ ఆర్‌ఎస్సైలు చంద్రమౌళి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల వినూత్న నిరసన



నెల్లూరు(బారకాసు): పారిశుధ్య పనులను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించే ప్రక్రియను రద్దు చేయాలంటూ కార్మికుల వినూత్న నిరసన ర్యాలీని నగరంలో శనివారం నిర్వహించారు. చెవిలో పూలు పెట్టుకొని బొల్లినేని సెంటర్ నుంచి కొండాయపాళెం గేట్ సెంటర్ వరకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ర్యాలీని జరిపారు. ఈ సందర్భంగా నగర ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, రూరల్ నేత శివాజీ మాట్లాడారు. పారిశుధ్య కార్మికులు 12 రోజులుగా ఆందోళన చేస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రైవేట్ కాంట్రాక్టర్లకు ఇచ్చే టెండర్లను వెంటనే రద్దు చేయాలని, లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పెంచల నరసయ్య, నగర గౌరవాధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు, సీఐటీయూ రూరల్ అధ్యక్షుడు కొండా ప్రసాద్, సుధాకర్, మాలకొండయ్య, కోటేశ్వరరావు, భాగ్యమ్మ, కొండమ్మ, సుజాతమ్మ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అవయవదానంతో పునర్జన్మ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైద్యులు

నెల్లూరు(అర్బన్): ప్రమాదాల్లో గాయపడి బ్రెయిన్ డెడ్ అయిన వారి అవయవదానంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎనిమిది మందికి పునర్జన్మనివ్వొచ్చని నారాయణ సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ మల్లి దొరసానమ్మ పేర్కొన్నారు. జాతీయ అవయవదాన వారోత్సవాలను పురస్కరించుకొని పోస్టర్లను నగరంలోని ఆస్పత్రిలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, న్యూరాలజీ, నెఫ్రాలజీ విభాగ హెచ్‌ఓడీలు సంపత్ కుమార్, ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. దేశంలో 1.5 లక్షల మంది అవయవదానం కోసం ఎదురుచూస్తుండగా, ఎనిమిది వేల మందికే అందుతోందని చెప్పారు. తమ ఆస్పత్రిలో 125 కిడ్నీ మార్పిడి ఆపరేషన్లను నిర్వహించగా, అందులో అవయవదానంతో చేసినవి 25 అని తెలిపారు. అవయవదానం కోసం స్వచ్ఛందంగా ముందుకొచ్చే వారి కోసం క్యూఆర్ కోడ్‌ను రూపొందించామని పేర్కొన్నారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్‌లు వంశీకృష్ణ, ద్వారకనాథ్ రెడ్డి, యూరాలజిస్ట్ యువరాజ్‌రెడ్డి, ఏజీఎం శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రహణ మొర్రి ఆపరేషన్లు



మాట్లాడుతున్న గురుప్రసాద్

నెల్లూరు(అర్బన్): ఇద్దరు గిరిజన బాలికలకు గ్రహణ మొర్రి ఆపరేషన్లను జయభారత్ ఆస్పత్రి సహకారంతో ఉచితంగా చేయించామని ఆస్పత్రి జనరల్ మేనేజర్ గురుప్రసాద్ పేర్కొన్నారు. ఆపరేషన్ చేయించుకున్న బాలికలు, వారి తల్లిదండ్రులుతో కలిసి నగరంలోని ఆస్పత్రిలో విలేకరులతో శనివారం ఆయన మాట్లాడారు. గిరిజనుల కోసం ఆస్పత్రిలో పది పడకలను ఏర్పాటు చేసి వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. గుర్తింపు కార్డులను రాసే క్రమంలో ఇందుకూరుపేట మండలం కొరుటూరు గిరిజనకాలనీలో మానికల జ్యోష్ణవి, వెంకటాచలం మండలం ఈదగాలి గిరిజన కాలనీలో తిరుమలకొండ శ్రీలతకు గ్రహణ మొర్రి ఉందనే విషయాన్ని తమ సిబ్బంది ద్వారా తెలుసుకున్నామని వివరించారు. స్వర్ణభారత్ ట్రస్ట్‌ను సంప్రదించి చెన్నైలోని మీనాక్షి అమ్మాళ్ డెంటల్ కళాశాల, హాస్పిటల్ వారితో మాట్లాడి వీరికి ఆపరేషన్లను ఉచితంగా చేయించామని వెల్లడించారు. ఇన్‌చార్జి మోపూరు వెంకటేశ్వర్లు, పొట్లూరు శ్రీనివాసులు, డిప్యూటీ మేనేజర్లు మనోహర్, వెంకటేష్, కార్యకర్త బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా స్మార్ట్ స్ట్రీట్ బజార్ పనులు



సూచనలు చేస్తున్న నందన్

నెల్లూరు(బారకాసు): వీధి వ్యాపారుల ఆర్థిక అభ్యున్నతి కోసం పైలట్ ప్రాజెక్ట్ ద్వారా చేపడుతున్న స్మార్ట్ స్ట్రీట్ బజార్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ నందన్ ఆదేశించారు. జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కంటైనర్ ఫుడ్ కోర్టులను టౌన్‌ప్లానింగ్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. అనంతరం మారుతినగర్‌లోని పార్కును సందర్శించారు. ఇంజినీరింగ్ విభాగ ఎస్‌ఈ రామ్మోహన్‌రావు, సిటీ ప్లానర్ హిమబిందు, డీఈ రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహన



నెల్లూరు రూరల్: వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. చట్టంపై పలు సందేహాలను నివృత్తి చేశారు. డీఆర్వో హుస్సేన్‌సాహెబ్, మహ్మద్ ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి సత్కారం



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని రామ్‌జీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఐదో డివిజన్ ఇన్‌చార్జి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన్ను సత్కరించారు.

నేత్రదానం



రవి, శేషయ్య (ఫైల్)

నెల్లూరు(అర్బన్): విడవలూరులోని పీర్లచావిడి సెంటర్‌కు చెందిన రవి (48) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ క్రమంలో మనసేవా సంస్థ సభ్యుడు శ్రీనివాసులు సహకారంతో నేత్రాలను నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు ఆయన కుటుంబసభ్యులు దానం చేశారు.

- ఉస్మాన్‌సాహెబ్‌పేటకు చెందిన గుర్రం శేషయ్య (80) మృతి చెందారు. ఈ క్రమంలో పినాకినీ లయన్స్ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ దొంతంశెట్టి సునీల్ సహకారంతో ఆయన నేత్రాలను ప్రభుత్వాస్పత్రికి కుటుంబ సభ్యుడు గుర్రం హజరత్ దానం చేశారు.

నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ ఆస్పత్రి టెక్నీషియన్ సునీల్ సేకరించారు. అనంతరం కుటుంబసభ్యులకు సర్టిఫికెట్లను అందజేశారు. నేత్రదానం చేయాలనుకునే వారు 99595 89321 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

బదిలీ అయిన టీచర్లకు వెంటనే జీతాలివ్వాలి



డీఈఓకు వినతిపత్రమిస్తున్న యూటీఎఫ్ నేతలు

నెల్లూరు (టౌన్): బదిలీ అయిన ఉపాధ్యాయులకు జీతాలను వెంటనే చెల్లించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు దర్గామిట్టలోని డీఈఓ కార్యాలయ ఎదుట నిరసనను యూటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు. డీఈఓ బాలాజీరావుకు వినతిపత్రాన్ని అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్ పనులతో ఉపాధ్యాయులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతిశర్మ మాట్లాడారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శేషు, గౌరవాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అసోసియేషన్ అధ్యక్షులు అచ్చయ్య, సుభాషిణి, కార్యదర్శులు సురేంద్రబాబు, నాగిరెడ్డి, ఖాజావలీ, అనిల్‌కుమార్, రమణయ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజయ్ దివస్



జీవీఆర్‌ఆర్ కళాశాలలో..



కలెక్టర్‌తో ఎన్‌సీసీ క్యాడెట్లు తదితరులు

నెల్లూరు (టౌన్): విజయ్ దివస్‌ను బీవీనగర్‌లోని జీవీఆర్‌ఆర్ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొన్న సైనికుడు, వెటరన్ సార్జంట్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విజయ తన అనుభవాలను వివరించారు. అనంతరం వీర సైనికులకు నివాళులర్పించారు. విజయను శాలువాతో సత్కరించారు. జనహిత వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు, జాయింట్ సెక్రటరీ దుర్గాప్రసాద్, ప్రిన్సిపల్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్: కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన భారత జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ వీఆర్సీ సెంటర్ నుంచి గాంధీబొమ్మ వరకు ర్యాలీని బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం గాంధీబొమ్మ సెంటర్‌లో శ్రద్ధాంజలి ఘటించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అశోక్‌నాయుడు, నేతలు కందికట్ల రాజేశ్వరి, యాకసిరి ఫణిరాజు, కార్యదర్శి రత్నం నాయుడు, కుప్పా ప్రసన్న, లోకేష్, విజయ్, ప్రవీణ్, మస్తాన్‌గౌడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్: వెంగళరావునగర్‌లోని మున్సిపల్ హైస్కూల్ నుంచి కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం వరకు ర్యాలీని నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో అమరులైన జవాన్లకు ఎన్‌సీసీ క్యాడెట్లు నివాళులర్పించారు. కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులు, వారి కుటుంబసభ్యులను కలెక్టర్ ఆనంద్ సత్కరించారు. ఎన్‌సీసీ చీఫ్ ఆఫీసర్ బాలబ్రహ్మాచారి, సెకండ్ ఆఫీసర్లు గుండాల నరేంద్రబాబు, నాగరాజు, సబ్ లెఫ్టినెంట్ ప్రసాద్, జిల్లా సైనిక సంక్షేమాధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బీజేవైఎం నేతల ర్యాలీ

తిరుమల శ్రీవారి ఉచిత దీవెన యాత్ర రేపు

నెల్లూరు(బృందావనం): తిరుమల శ్రీవారి ఉచిత దీవెనయాత్రను సోమవారం నిర్వహించనున్నామని సత్యమార్గ్ ఫౌండేషన్ కన్వీనర్లు పూడి రవిస్వామి, మస్తానమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పురమందిరం వద్ద గల జ్యోతి వినాయకస్వామి ఆలయం నుంచి యాత్ర ప్రారంభంకానుందని, పాల్గొనాలనుకునే వారు 93466 99526 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

29న ఆలిండియా పాస్టర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ సభ

నెల్లూరు(బృందావనం): ఏలూరులోని డీసీఎమ్మెస్ గ్రాండ్ హోటల్లో ఆలిండియా పాస్టర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించనున్నామని ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు రెవరెండ్ రాజశేఖర్ దాసరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

జేసీబీ డ్రైవర్‌పై దాడి

నెల్లూరు సిటీ: జేసీబీ డ్రైవర్‌పై రాడ్‌తో ఇద్దరు దాడికి పాల్పడిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. రూరల్ పోలీసుల వివరాల మేరకు.. అల్లీపురంలోని టిడ్కో సముదాయంలో నివాసం ఉండే రెహ్మాన్ పనుల నిమిత్తం జేసీబీని ఇంటి వద్ద ఉంచారు. ఈ క్రమంలో అదే ప్రాంతానికి చెందిన సాయిభార్గవ్, చెంచయ్య బైక్‌పై వెళ్తూ, జేసీబీ అడ్డుగా ఉండటంతో రెహమాన్‌తో గొడవకు దిగారు. ఈ క్రమంలో తమ బైక్‌కు దారివ్వవా అంటూ రాడ్‌తో దాడి చేశారు. స్థానికులు గమనించి రెహమాన్‌ను చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

3న అన్నమాచార్య కీర్తనలు, పాటల పోటీలు

నెల్లూరు(బృందావనం): అన్నమాచార్య కీర్తనలు, పాటల పోటీలను నగరంలోని పురమందిరంలో ఆగస్ట్ మూడున నిర్వహించనున్నామని కళాంజలి అనంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాల్గొనాలనుకునే వారు 98489 59575 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఏఈలుగా ఉద్యోగోన్నతి

నెల్లూరు(బారకాసు): నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగ డీఈఈలు అనిల్‌కుమార్, వేణుగోపాల్‌కు ఈఈగా ఉద్యోగోన్నతులు లభించాయి. వీరిలో వేణుగోపాల్‌ను గుంటూరు నగరపాలక సంస్థకు బదిలీ చేస్తూ మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ఉత్తర్వులను జారీ చేసింది. ఈ క్రమంలో వీరిని కార్పొరేషన్ కార్యాలయంలోని తన చాంబర్‌లో కమిషనర్ నందన్ సత్కరించారు. ఇంజినీరింగ్ విభాగ ఎస్‌ఈ రామ్మోహన్‌రావు, డీఈలు ముజాహిద్దీన్, రఘురామ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని ఆటోనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో గల ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఆదివారం ఉండదని నెల్లూరు టౌన్ ఈఈ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ ఫేజ్ 1, 2, 3, శంకరన్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని చెప్పారు.

ప్రతిభ పురస్కారాల ప్రదానం నేడు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్ర ఏసీ హాల్లో గిరిజన విద్యాకిరణాలకు పొట్లూరి సత్యర్థనం ప్రతిభ పురస్కారాలను ఆదివారం అందజేయనున్నామని గిరిజన విద్యా చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పులి చెంచయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతిలో 450.. ఇంటర్‌లో 850 మార్కులకుపైగా సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం, జ్ఞాపికను అందజేయడంతో పాటు తల్లిదండ్రులకు భోజన సదుపాయాన్ని కల్పించనున్నామని వివరించారు.

‘ఊహాజనిత చిత్రం హరిహర వీరమల్లు’

నెల్లూరు(వీఆర్సీసెంటర్): రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు ఊహాజనిత చిత్రమని, ఎలాంటి వాస్తవాల్లేకుండా రూపొందించిందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా ఆరోపించారు. ఈ మేరకు నగరంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. మహిళా సంఘ కన్వీనర్ శిరీషా, బాదుల్లా, షాజహాన్, సుబ్బరాయుడు, అహ్మద్, గౌస్‌బాషా పాల్గొన్నారు.